# 27-11-2012న జరిగిన సర్కిల్ కౌన్సిల్ సమావేశంలోని ముఖ్య నిర్ణయాలు

1. 9.3.2003న నక్సలైట్ల దాడిలో మరణించిన ఆర్. శ్రీనివాసరావు, టి.ఎం., గుంటూరు కుటుంబానికి వర్క్‌మెన్ కాంపెన్సేషన్ చట్టం ప్రకారం రూ. 6,86,885 నష్టపరిహారంగా గుంటూరు లేబరు కమీషనరు అనుమతితో త్వరలో చెల్లిస్తారు.
2. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ట్రాన్స్‌ఫర్ పాలసీ (రెండు సంవత్సరాలకు వెనకకు టిఎ/టిపి లేకుండా) విధానాన్ని మరో సంవత్సరం పొడిగిస్తారు. ఈ విధానాన్ని శాశ్వతంగా అమలుచేసే విషయాన్ని సానుకూలంగా పరిశీలిస్తారు. బదిలీ విధానం, అమలుకాని జిల్లాలకు తగిన విధంగా ఉత్తర్వులు జారీచేసి పర్యవేక్షిస్తారు.
3. సిజిఇజిఐఎస్ రికవరీ చెల్లింపు పై తగిన చర్యలు వెంటనే తీసుకోబడతాయి.
4. స్క్రాప్ మెటీరియల్‌ను వేలం వేసే విషయంలో కాలపరిమితికి లోబడి అమలయ్యేలా చర్యలు తీసుకోబడతాయి.
5. మెడికల్ బిల్లులు చెల్లింపు ఆలస్యం కారణంగా బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులను చేర్చుకోని ఆసుపత్రుల పై ఫిర్యాదు చేస్తే వెంటనే తగు చర్యలు తీసుకుంటారు. త్వరితగతిన బిల్లులు చెల్లించబడేలా తగు చర్యలు తీసుకుంటారు.
6. క్వార్టర్ల నిర్వహణ మెరుగుపడేలా చేయడానికి ఉద్యోగి చెల్లించిన హెచ్ఆర్ఎలో 10% క్వార్టర్ల నిర్వహణ కోసం మంజూరు చేసేలా కార్పొరేటు ఆఫీసును సంప్రదిస్తారు. యూనియన్ కూడా కేంద్రస్థాయిలో ఈ విషయమై పర్యవేక్షించాలి.
7. రికవరీ పూర్తయిన హెచ్‌బిఎ కేసులలో కంప్లీషన్ సర్టిఫికెటు కోసం ఆపకుండా వెంటనే డాక్యుమెంట్లు విడుదల చేస్తారు. వడ్డీరేటు రిబేటు సమయంలో అన్ని నిబంధనలూ అమలయితేనే రిబేటును మంజూరు చేస్తారు.
8. కారుణ్య నియామకాల పై నియమించబడిన టిఎస్ఎమ్‌లను 10 సం॥ల సర్వీసు పూర్తయితే ఆర్ఎమ్‌లుగా నియమిస్తారు (కోర్టుకేసులేమీ లేని పక్షంలో).
9. 1.10.2004 మరియు 1.10.2011లో రావాల్సిన ఎన్ఇపిపి పెండింగ్ ప్రమోషన్లు 31.12.2012లోగా పూర్తిచేస్తారు.
10. టిఎస్ఎమ్ సర్వీసును హెచ్ఆర్ ప్యాకేజీలో వుండేలా చూసే పని కొన్ని జిల్లాలలో ఇంకా పూర్తికాలేదు. త్వరగా పూర్తయ్యేలా చూస్తారు.
11. సున్నితమైన స్థానాలలో 4 సం॥లకు మించి పనిచేసే అధికారులను ఆయా స్థానాల నుండి బదిలీ చేసే విషయం అమలయ్యేలా చూస్తారు.
12. గ్రేడేషను లిస్టులు/సర్వీసు బుక్కులు ఉద్యోగులకు చూపించేలా చర్యలు తీసుకోబడతాయి.
13. జిఎంలు లేకుండా వున్న జిల్లాలకు జిఎంలను పోస్టు చేసే విషయం పరిశీలిస్తారు. అదనపు బాధ్యతలు నిర్వహించే జిఎంలు ప్రతి వారం ఒక పర్యాయం ఆయా జిల్లాలకు వెళ్లేలా పర్యవేక్షిస్తారు.
14. వెల్ఫేర్ ఫండ్లు విడుదలైన 52 లక్షలు వెంటనే ఖర్చయ్యేలా చూస్తారు.
15. కారుణ్య నియామకాల కోసం జరపాల్సిన హైపవర్ కమిటీ డిసెంబరు నెలాఖరులోగా సమావేశం జరుపుతుంది.
16. ఎస్సీ/ఎస్టీ/ఓబిసిలలో టిఎం/టిటిఎ/టిఓఎ పోస్టుల బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి అనుమతికై కార్పొరేటు ఆఫీసుకు లేఖ రాశారు.
17. భీమవరంలో వున్న టిఆర్ఎ విభాగాన్ని ఏలూరుకు వెంటనే తరలిస్తారు.
18. తాడేపల్లిగూడెం లైనులో వున్న పవర్ హమ్మింగ్ సమస్య వెంటనే పరిష్కరించమని జిల్లాకు ఉత్తర్వులు జారీ చేస్తారు.
19. సిమ్‌కార్డులు మంజూరయ్యే సిటిఓ, సికింద్రాబాదులో విశ్రాంతి గది త్వరలోనే ఏర్పాటుచేస్తారు.
20. శ్రీకూర్మం (శ్రీకాకుళం)లో ఐ.క్యూ నిర్మాణానిన, భవనాల నిర్మాణాలపై నున్న నిషేధం కారణంగా చేయలేము.
21. కృష్ణాజిల్లాలోని భవనాల రిపేర్లపై తగు చర్యలు తీసుకోబడ్డాయి.

22. ఔట్‌డోరు డ్యూటీలు చేస్తున్న టి.టి.ఏలకు సర్వీసు సిమ్ జారీ చేసేలా ఉత్తర్వులు జారీ చేయబడతాయి.

23. ఎండిఎఫ్ / టెస్టురూము నెంబరును టోల్‌ఫ్రీ చేసేలా చేసే అంశంలో సాంకేతిక అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోబడతాయి.

24. ఎన్ఎబిహెచ్/ఎన్ఎబిఎల్‌కు అప్లికేషను పెట్టని ఆసుపత్రులను కూడా, ఆయా ఆసుపత్రులు సిజిహెచ్ఎస్/నాన్ ఎన్ఎబిహెచ్ రేట్లకు అంగీకరించిన పక్షంలో ఎంప్యానల్డ్ ఆసుపత్రులుగా అనుమతిస్తారు.

25. సెల్ బిటిఎస్‌ల నిర్వహణలో ఫీల్డ్ యూనిట్లకు, సెల్‌వన్ విభాగానికి వున్న అవగాహనా లోపాన్ని తొలగించడానికి తగు చర్యలు తీసుకోబడతాయి.

26. టి.ఎం. పరీక్షను ఎస్సీ/ఎస్టీ ఖాళీలు వున్న జిల్లాలో ఆయా విభాగాల ఆర్ఎమ్‌లకు వెంటనే నిర్వహించే విషయంలో యూనియన్‌తో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటారు.

27. కేబుల్ ఫాల్టు లొకేటర్ల ను అవసరాల మేరకు సప్లై చేస్తారు.

28. టెలిఫోను బిల్లులు సరిగా రాని జిల్లాలలో తగు విచారణ జరిపిస్తారు. కృష్ణా, అనంతపూర్ జిల్లాలలో పోస్టల్ విభాగాలు సరిగా బిల్లులు పంచలేదని నివేదికలు వచ్చాయి. ఫ్రాంచైజీలతో కుమ్మక్కై ఆయా అకౌంట్సు విభాగాలు చేసే అవకతవకల పై కూడా విచారణ జరుపుతారు.

29. యూనిఫాం సప్లై కాని జిల్లాలలో నిధుల విడుదల కోసం ఎదురుచూడకుండా యూనిఫాంను వెంటనే కొనేలా చర్యలు తీసుకోవాలని ఇదివరకే ఉత్తర్వులు జారీ చేశారు.

30. యూనియన్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడే అధికారులను కట్టడి చేసే బాధ్యత, లేదా సమన్వయ పరచే బాధ్యత సిజిఎం తీసుకోవాలని, లేదా యూనియన్ చూస్తూ వూరుకోదనీ స్టాఫ్‌సైడ్ హెచ్చరించింది.